క్లుప్తంగా

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నేరటి మల్లేష్



నియామక పత్రం అందజేస్తున్న వెంకన్నగౌడ్

నల్లగొండటౌన్: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నేరటి మల్లేష్ యాదవ్ నియమితులయ్యారు. బుధవారం మల్లేష్ యాదవ్‌కు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్నగౌడ్ నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో సునిల్, సులేమాన్, నాగరాజు, సైదులు, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

మర్రిగూడ: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి సంవత్సరం పరీక్షకు 414 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 352 మంది హాజరయ్యారని, 62మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ ఎస్.శివస్వరూపరాణి తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని అన్నారు. ఆమె వెంట డీఓ నర్సింహ ఉన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని చిన్న సూరారం గ్రామంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి కంటి, ఇతర వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారగోని నర్సింహగౌడ్, డాక్టర్ పుల్లారావు, శశిధర్, రాములు, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సరస్వతి, కళ్యాణి, హుస్సేన్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మర్రిగూడ: కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్ల పథకం అమలుచేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాందాసు శ్రీనివాస్, మేతరి యాదయ్య, కొడాల అల్వాలరెడ్డి, వెంకటంపేట బాలయ్య, జమ్ముల వెంకటేష్‌గౌడ్, మాదగోని శ్రీను, సిరిపంగి శ్రీనివాస్, జంగయ్య, యాదగిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి నివాళి

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు శివశెట్టి గౌరయ్య(55) గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్, కాంగ్రెస్ నాయకుడు దైద రవీందర్‌లు వేర్వేరుగా సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ దుబ్బ పద్మకుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాచకొండ కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ బండ గిరిజ అంజయ్య, బండ కృష్ణయ్య, ఎద్దులపురి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మర్రిగూడ: మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నేత మొక్కు రోజు వసంతచారి 5వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి ఏర్పుల యాదయ్య, వసంతచారి సతీమణి బుచ్చమ్మ, నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, మైల సత్తయ్య, ఉప్పునూతల వెంకటయ్య, వరికుప్పల ముత్యాలు, చెల్లం ముత్యాలు, కృష్ణయ్య, నామ సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మాడుగులపల్లి: అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపారు. మాడుగులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామ శివారులోని పాలేరు వాగు నుంచి తిప్పర్తికి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మార్గమధ్యలో పోలీసులు పట్టుకున్నారు. డ్రైవర్ సాయికుమార్‌పై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



నకిరేకల్ : జెడ్పీ హైస్కూల్‌లో సైన్స్ ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్యే వీరేశం



నల్లగొండటౌన్: అక్షర స్కూల్‌లో సైన్స్ ఫెయిర్‌ను తిలకిస్తున్న ఎంఈఓ అరుంధతి



నల్లగొండ: శ్రీచైతన్య హైస్కూల్‌లో..



శాలిగౌరారం: గీతాంజలి పాఠశాలలో..



చండూరు : సన్‌షైన్ పాఠశాలలో..



నల్లగొండటౌన్: విద్యా గ్రామర్ స్కూల్‌లో..



నల్లగొండటౌన్: స్రవంతి స్కూల్‌లో..



నకిరేకల్ : నోముల జెడ్పీ హైస్కూల్‌లో..



కనగల్ మండల కేంద్రంలోని హైస్కూల్‌లో..



కట్టంగూర్ జెడ్పీ హైస్కూల్‌లో..



నల్లగొండరూరల్: మహిళా డిగ్రీ కళాశాలలో బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ ఘన శ్యామ్



నల్లగొండలోని ఓక్ ట్రీ పాఠశాలలో..



నల్లగొండ: ఎస్పీఆర్ స్కూల్‌లో..

నల్లగొండ: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి సైన్స్ సెమినార్లు ఉపయోగపడతాయని ఎన్జీ కాలేజి అసోసియేట్ ప్రొఫెసర్ డా.అంతటి శ్రీనివాసులు అన్నారు. బుధవారం సైన్స్‌డే సందర్భంగా డైట్‌లో ప్రిన్సిపాల్ కె.నర్సింహ అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. విజ్ఞాన శాస్త్రం-ఆరోగ్యకర జీవనం, సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధ-విద్యపై ప్రభావం, సుస్థిర వ్యవసాయం-ఆహారోత్పత్తి తదితర అంశాలపై జరిగిన సెమినార్‌లో పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు కె.నరేందర్‌రెడ్డి, టి.భానుప్రకాష్‌గౌడ్, జి.శౌరిరెడ్డి, కె.శ్రీనివాస్‌రెడ్డి, కె.నారాయణమ్మ, శ్రీదేవి, రాధ, శ్రీకాంత్, కిరణ్ పాల్గొన్నారు.

శ్రీ చైతన్య హైస్కూల్‌లో ..

నల్లగొండ పట్టణంలోని సాగర్ ఎక్స్ రోడ్‌లో గల శ్రీ చైతన్య హైస్కూల్‌లో బుధవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. పలువురు విద్యార్థులు ప్రదర్శించిన మూవింగ్ రాకెట్, హోం డయాలసిస్, ఫ్లాక్స్ సీడ్ ఆయిల్, మ్యాగ్నెటిక్ నావిగేషన్, రైన్ డిటెక్టర్ ప్రాజెక్టులు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చిలుకూరి యాదయ్య, యాస శ్రీనివాసరెడ్డి, గడ్డం త్రిమూర్తి పాల్గొన్నారు.

గాంధీనగర్ స్రవంతి హైస్కూల్‌లో..

నల్లగొండటౌన్: పట్టణంలోని గాంధీనగర్ స్రవంతి హైస్కూల్‌లో బుధవారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వారణాసి రజనీకాంత్ మాట్లాడుతూ పాఠశాలలో 150 సైన్స్ ప్రదర్శనలు ఏర్పాటు చేశారన్నారు. అందులో సోలార్, ఆదిత్య2వి రాకెట్, చంద్రయాన్ 3, రోబో, బ్లడ్ టెస్టు, న్యూట్రిషియన్ పిరమిడ్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయన్నారు. ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థులకు రజనీకాంత్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే పరిశోధనల వైపు దృష్టి పెట్టాలి

విద్యార్థి దశ నుంచే పరిశోధనల వైపు దృష్టి సారించాలని ఎంఈఓ అరుంధతి విద్యార్థులకు సూచించారు. బుధవారం స్థానిక అక్షర స్కూల్‌లో ఆవిష్కార్ పేరుతో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన చంద్రయాన్ 3 మోడల్, వ్యవసాయం సాగు చేయడం, వాటర్ ప్యూరిఫైయింగ్ ఎగ్జిబిట్‌లు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కక్కిరేని లక్ష్మీనారాయణ, కరస్పాండెంట్ పోలోజు నాగేందర్, ప్రిన్సిపాల్ పోలోజు అనూష, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యాగ్రామర్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్

నల్లగొండ పట్టణంలోని విద్యా గ్రామర్ స్కూల్లో బుధవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు బొల్లం లింగయ్య యాదవ్, ఉపాధ్యాయులు రవీంద్ర న్, సైదులు, వెంకట్, సత్యనారాయణ, ధనలక్ష్మి, అనీష్, సరస్వతి, భోజిరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

నల్లగొండరూరల్: ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలని స్థానిక మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఘన శ్యామ్ అన్నారు. బుధవారం కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్యకు సైన్స్ ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అధ్యాపకులు దేవవాణి, నరేష్, స్వామి, సంధ్య, సమత, మిస్కిన్, సరిత, సునిత, రాజారామ్ పాల్గొన్నారు.

ఓక్ ట్రీ పాఠశాలలో..

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని ఓక్ ట్రీ పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా బుధవారం విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గింజల నరేందర్ రెడ్డి, డైరెక్టర్ గడ్డం మంగారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కనగల్ : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు గ్రామానికి చెందిన నీలకంఠం సుధాకర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ వెంకట్రామరెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రాయల కృష్ణ, ఉపాధ్యాయులు శ్రీరాములు, సుధాకర్ రెడ్డి, జానయ్య, ఇందురాణి, కవిత, వకులా రాణి, ప్రభాకర్, కరుణాకర్, వెంకటయ్య, కోటయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ : స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తిలకించి విద్యార్థులను అభినందించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కోదాటి రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నోముల హైస్కూల్‌లో..

నోముల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, హెచ్ఎం సుందరి, ఉపాధ్యాయులు జ్యోతి, కవిత, లక్ష్మీ, పద్మ, వెంకటయ్య, కృష్ణ, యాదగిరి, గోపినాథ్, పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

నకిరేకల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.చంద్రశేఖర్, అధ్యాపకులు డాక్టర్.వి.శేఖర్, చంద్రశేఖర్, హరిత, మధుసూదన్‌రెడ్డి, హబీబ్ జాని, శంకర్, జానయ్య, నర్సింహచారి, సురేష్, శ్రీనివాస్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: వనిపాకల, చిట్యాల గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో బుధవారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో శాస్త్రవేత్త సీవీ.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిట్యాల జెడ్పీహెచ్ఎస్‌లో విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాన్ని తహసీల్దార్ కృష్ణ, పీహెచ్‌సీ డాక్టర్ హాజర్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో చిట్యాల, వనిపాకల జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎంలు కే.కరుణాకర్‌రెడ్డి, బాణాల శ్రీనయ్య, ఉపాధ్యాయులు దంతూరి సైదులుగౌడ్, మల్లేష్, సరిత, ఇమామ్ కరీం, రేవతి, ఇందిర, కవిత, రవీందర్, సైదులు, శైలజ, మంజుల, శ్రీవిద్య, శ్రీను, తిరుమల పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కట్టంగూర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను హెచ్ఎం అంబటి అంజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు ఆర్.జ్యోతి, టి.సునంద, వి.పద్మావతి, కె.మేరీ, సుజాత, పద్మజ, కె.బాలరాజు, బి.చిన్న, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక గీతాంజలి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య పాల్గొన్నారు.

చండూరు: స్థానిక సన్ షైన్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సీవీ.రామన్ చిత్రపటానికి ఆ పాఠశాల కరెస్పాండెంట్ కోడి వెంకన్న పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, సైన్స్ ఉపాధ్యాయులు వినయ్, రవి, కేశవ్, దేవేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

గట్టుప్పల్(చండూరు) : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గట్టుప్పల్ మండలం పరిధిలోని తేరట్‌పల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు గోన వెంకటేశ్వరరావు, నరసింహ, రాణి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నాంపల్లిలో..

నాంపల్లి: సైన్స్ ఫెయిర్ వల్ల విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తి బయటకు వస్తుందని ఎస్‌బీఐ మేనేజర్ రామచంద్రమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దాపురం తెలంగాణ ఆదర్శ పాఠశాల, పసునూర్ జిల్లా ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల లైబ్రరీలో డిజిటల్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, పసునూర్ ప్రధానోపాధ్యాయుడు నక్క యుగేంధర్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సురేష్, మేతాబ్‌ఘనీ, రేఖ, సునిత, అజీజ్, సత్యనారాయణ, చంద్రమౌళి పాల్గొన్నారు.

చండూరు వైస్ ఎంపీపీగా అవ్వారి గీత



చండూరు : వైస్ ఎంపీపీగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన గట్టుప్పల్-1 ఎంపీటీసీ అవ్వారి గీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో చండూరు వైస్ ఎంపీపీగా ఉన్న పుల్లెం ఎంపీటీసీ మందడి నర్సిరెడ్డి అకాల మరణం చెందడంతో వైస్ ఎంపీపీ స్థానం సంవత్సరం కాలంగా ఖాళీ అయ్యింది. బుధవారం ఎన్నికల అధికారి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు సమక్షంలో జరిగిన వైస్ ఎంపీపీ ఎన్నికలో గీతను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం పదిమంది సభ్యులకు గాను కోరంకు ఆరుగురు సభ్యులు అవసరం ఉండగా ఏడుగురు సభ్యులు హాజరయ్యారు. అవ్వారి గీతను ఎంపీటీసీ గొరిగె సత్తయ్య ప్రతిపాదించగా గట్టుప్పల్ ఎంపీటీసీ- 2 సభ్యుడు చెరుపల్లి భాస్కర్ బలపరిచారు. ఈ తీర్మానాన్ని సభ్యులంతా ఆమోదించడంతో అవ్వారు గీత మండల పరిషత్ ఉపాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు. కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కళ్యాణి, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ మనోహర్ ఎంపీటీసీలు కావలి మంగమ్మ, పెందోటి వెంకటమ్మ, తిప్పర్తి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

దినసరి కార్మికుల వేతనం పెంచాలి



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగయ్య

నకిరేకల్ : వ్యవసాయ కార్మికులకు కనీస వేతన జీఓను సవరించి వేతనాలు పెంచి వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో బుధవారం జరిగిన ఆ సంఘం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. 2012లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సవరించిన కనీసం వేతన జీఓ నేటికీ అమలవుతోందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి రెండేళ్లకోసారి వ్యవసాయ కార్మికుల దినసరి వేతనాలను పెంచాలన్నారు. చింతపల్లి సూర్దు మారయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి అయిలయ్య, సరోజ, కత్తుల లింగస్వామి, ఆంజనేయులు, మర్రి బక్కయ్య, కర్ర బాలయ్య, బొజ్జ చిన వెంకులు, రాచకొండ వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల చదువు సమాజానికి వెలుగు

మాడుగులపల్లి: ఆడపిల్లల చదువు సమాజానికి వెలుగునిస్తుందని సీడీపీఓ చంద్రకళ అన్నారు. బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మాడుగులపల్లి మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం సామాజిక రుగ్మతులపై ఆమె అవగాహన కల్పించారు. విద్యార్థినులు ఆత్మస్థైర్యంతో చదివి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు అనర్థదాయకమని, 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేసుకోవాలన్నారు. ఎవరైనా బాలల హక్కులకు విఘాతం కలిగిస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, 101 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగమణి, రజిని, హెచ్ఎం నర్సిరెడ్డి, కరస్పాండెంట్ రేణుక, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

టైలర్స్‌కు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందించాలి



నకిరేకల్ : మేరు సంఘం జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



నల్లగొండటౌన్: సైన్స్ ఉపాధ్యాయులను, టైలర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

మునుగోడు: రోజురోజుకూ ఉపాధి కరువై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న టైలర్స్‌కు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందించి ఆదుకోవాలని మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న కోరారు. బుధవారం టైలర్స్ డే సందర్భంగా మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సీనియర్ టైలర్స్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో టైలర్స్ ఏ.లక్ష్మీనారాయణ, బండారి రఘు, మిర్యాల రవి, కె.గోవర్ధన్, అవ్వారి చంద్రశేఖర్, పి.యాదయ్య, డి.నర్సింహ, వి.కృష్ణయ్య, జే.పెంటయ్య, ఆర్.సైదులు, ఎస్.శంకర్, జి.సైదులు, జీడిమడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మేరు సంఘం, టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో టైలర్స్ డే వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన టైలర్స్ జెండాను ఎగురవేశారు. మేరు, టైలర్స్ సంఘాల గౌరవ అధ్యక్షులు వాడపల్లి రమేష్, సాముల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు ఎద్దు వెంకన్న, వనం నరేందర్, ఎద్దు రవీందర్, వాడపల్లి సంపత్‌కుమార్, చిట్యాల దావీత్, కాటబత్తిని రమేష్, పెండెం యాదగిరి, కర్నాటి ధర్మయ్య, రాపోలు కృష్ణ, ఏలె వెంకన్న, పెండెం జనార్దన్, అబ్దుల్ హమీద్, రవి తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ టౌన్ : కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కొక్కు మోహన్, రాంప్రసాద్



మునుగోడు : వేడుకల్లో పాల్గొన్న టైలర్స్

నల్లగొండటౌన్: టైలర్స్ డే వేడుకలను బుధవారం స్థానిక మేరు సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సంఘం ముఖ్య సలహాదారు కొక్కుమోహన్ అధ్యక్షుడు నామ రాంప్రసాద్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టే పనిని మేరు కులస్తులకు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం శిక్షణ ఇచ్చే టైలరింగ్ సంస్థలను మేరు కులస్తులకు అప్పగించాలన్నారు. టైలరింగ్ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వారికి ప్రభుత్వం కుట్టు మిషన్లు ఇవ్వాలని, 50 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గుంటి మల్లికార్జున్, దీకొండ శ్రీనివాస్, పానగంటి కిరణ్‌కుమార్, సుధాకర్, నర్సింహ, ఆంజనేయులు, మహేష్, ప్రకాష్, జయంతి తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఉపాధ్యాయులకు, టైలర్లకు సన్మానం

లైయన్స్ క్లబ్ ఆఫ్ శక్తి న్యూ వాయిస్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని లయన్స్ భవన్‌లో బుధవారం సైన్స్ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను, టైలర్స్ దినోత్సవం సందర్భంగా ఆర్థికంగా వెనుకబడిన టైలర్లను సన్మానించారు. టైలర్లకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఝాన్సీరాణి పసలపూడి, క్లబ్ సభ్యులు డాక్టర్ అనిత, విమల సరిత కరుణ, వాణి, సుజాత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మహా రుద్రాభిషేకం



మహా రుద్రాభిషేకం చేస్తున్న అర్చకులు

రామగిరి (నల్లగొండ): పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో గల శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి కాశీ శివలింగం ప్రతిష్ఠాపన సందర్భంగా బుధవారం108 మంది దంపతులతో పరమేశ్వరుడికి మహా రుద్రాభిషేకం చేశారు. మండప పూజలు, మృత్యుంజయ రుద్ర హోమాలు, మంత్రపుష్పం నిర్వహించారు. దేవతా విగ్రహాలను ఊరేగించారు. అనంతరం నవ ధాన్య, ఫల, పుష్ప నీరాజనం, వేద పండితుల మంత్రోచ్చారణలు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మారెడ్డి అంజిరెడ్డి, కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్ రెడ్డి కవిత, పబ్బు సాయి, సందీప్, అత్తయ్యగౌడ్, యాదగిరి నారాయణరెడ్డి, రామిరెడ్డి, నాగరాజు, పరమేష్, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..



చిట్యాల: ఉరుమడ్లలో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆయా పాఠశాలల హెచ్ఎంలు దూదిగామ స్వామి, బుద్ద కృష్ణమూర్తి బహుమతులు అందజేశారు. ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.లతీఫ్, ఏ.నాగయ్య, కే.కృష్ణ, ఎస్.వెంకటాచారి, బి.యాదయ్య, వి.రామ్మూర్తి పాల్గొన్నారు.

మర్రిగూడ: శివన్నగూడ మండల పరిషత్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని బుధవారం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు కె.జనార్దన్, ఉపాధ్యాయులు భిక్షమయ్య, యాదగిరి, వెంకటేశ్వర్లు, సుజాత, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడ: శివన్నగూడ పాఠశాలలో..